## భద్రత

సుదీర్ఘకాలంగా ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా అవతరించినప్పుడు ఎలా ఉన్నదో అదే రూపంలో మిగిలి ఉన్న ఏకైక దైవగ్రంథం దివ్యఖుర్ఆన్. దాదాపు 1400 సంవత్సరాల క్రితం అరబీ భాషలో ఇది అవతరించింది. అప్పటి నుంచి ఇందులో ఎలాంటి మార్పులు చేర్పులు జరగలేదు. ఇందులో ఎలాంటి వైరుధ్యాలు లేవు. ఎలాంటి లోపాలు లేవు. ఎలాంటి తప్పులు లేవు.

## వైజ్ఞానిక మహిమలు

సుదీర్ఘకాలంగా ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా అవతరించినప్పుడు ఎలా ఉన్నదో అదే రూపంలో మిగిలి ఉన్న ఏకైక దైవగ్రంథం దివ్యఖుర్ఆన్. దాదాపు 1400 సంవత్సరాల క్రితం అరబీ భాషలో ఇది అవతరించింది. అప్పటి నుంచి ఇందులో ఎలాంటి మార్పులు చేర్పులు జరగలేదు. ఇందులో ఎలాంటి వైరుధ్యాలు లేవు. ఎలాంటి లోపాలు లేవు. ఎలాంటి తప్పులు లేవు.

- నీటి నుంచి జీవం ఉద్భవించింది : ఖుర్ఆన్ 21:30
- విశ్వం వ్యాకోచిస్తున్నది : ఖుర్ఆన్ 51:47
- సూర్యచంద్రుల కక్ష్యల వివరణ : ఖుర్ఆన్ : 21:33
- మానవపిండం అభివృద్ధి గురించి వివరాలు : ఖుర్ఆన్ : 23:12-14

## చారిత్రక మహిమలు, భవిష్యవాణులు

దివ్యఖుర్ఆన్ చారిత్రక వివరాలను ఖచ్చితంగా తెలియజేసింది. ఉదాహరణకు,19వ శతాబ్దంలో ఈజిప్టు చిత్రలిపి రహస్యాలను శోధించిన తర్వాతనే హామాన్ అనే వ్యక్తి గురించి తెలిసింది. హామాన్ ఫారో వద్ద నిర్మాణ పనివాళ్ళకు పర్యవేక్షకునిగా పనిచేసాడు. ఈ విషయాలను దివ్యఖుర్ఆన్ ప్రస్తావించింది (ఖుర్ఆన్ 28:38). ఈ వివరాలేవీ అంతకు ముందు ప్రవక్త ముహమ్మద్(స)కు కాని, ఆయన కాలంలోని ప్రజలకు కాని తెలియవు.

దివ్యఖుర్ఆన్ భవిష్యవాణులను ప్రస్తావించింది. ఇవన్నీ నిజాలని తేలింది. ఫారో శరీరాన్ని కాలం ముగిసే వరకు భద్రంగా ఒక గుణపాఠంగా దాచి ఉంచుతామని తెలిపింది (ఖుర్ఆన్ 10:91-92). నేడు మమ్మీగా మార్చబడిన ఈ భౌతికకాయం ఈజిప్టు మ్యూజియంలో ఉంది.

## విశిష్ట శైలి, విశ్వజనీన సందేశం

జాతి, హోదా, అధికారం, స్త్రీపురుష వివక్ష లేకుండా ప్రజలందరికీ దేవుని ఆరాధించే సమాన అవకాశాలు, హక్కులు ఉన్నాయని దివ్యఖుర్ఆన్ బోధిస్తుంది.

దివ్యఖుర్ఆన్‌లోని విశిష్ట శైలి, విశ్వజనీన సందేశం ఇది దేవుని గ్రంథమని చాటి చెబుతున్నాయి. దేవుడు ఒక్కడేనని, ఆయన అన్నింటిని సృష్టించాడని, ఆయన సృష్టికి అతీతమైన వాడని ఖుర్ఆన్ బోధిస్తుంది. ఈ దైవభావన విషయంలో ఖుర్ఆన్‌లో ఎక్కడా రాజీలేదు. ఎలాంటి మార్పు, వైరుధ్యాలు లేవు. ఈ దైవభావన మనిషి సహజ ప్రవృత్తికి అప్పీలు చేసేదిగా ఉంది.

## నేనిక్కడ ఎందుకు ఉన్నాను?

మన శరీరభాగాలు - మన కళ్ళు, చెవులు, మెదడు, గుండె అన్నీ ఏదో ఒక లక్ష్యంతో పనిచేస్తున్నాయి. అలాగే మనిషికి కూడా అలాంటి సహజలక్ష్యం ఉంది.

మనిషి లక్ష్యరహితంగా తిరగడానికి లేదా మౌలికమైన కోరికలు అవసరాలు తీర్చుకుంటూ బతికేయడానికి మాత్రమే దేవుడు మనిషిని పుట్టించలేదు. నిజానికి మనిషి పుట్టుకకు అంతకన్నా గొప్ప లక్ష్యం ఉంది. ఏకైక దేవుని గుర్తించి ఆయన్ను మాత్రమే ఆరాధించడం. ఆ విధంగా దేవుని ఆదేశాలప్రకారం మన జీవితాన్ని గడపడం. ఆయన ఆదేశాలు మనం సాఫల్య జీవితాన్ని గడపడానికి దారిచూపుతాయి. ఇందులో వ్యక్తిగతమైన ఆరాధనలు, ప్రార్థనలతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచిపనులు, పొరుగువారితో మంచిగా మెలగడం, కుటుంబ సభ్యులబాగోగులు చూడడం, నిజాయితీ చివరకు పశుపక్ష్యాదులపట్ల శ్రద్ధ తీసుకోవడం ఇవన్నీ ఉన్నాయి.

దేవుడు తనను కాక మరెవ్వరినైనా ఆరాధించడాన్ని తీవ్రంగా నిషేధించాడు. అంటే విగ్రహాలు, సూర్యచంద్రులు, సాధుసంతులు చివరకు ప్రవక్తలైనా సరే ఎవరినీ ఆరాధించకూడదు. దేవుడికి భాగస్వాముల అవసరం లేదు, మధ్యవర్తుల అవసరం అంతకన్నా లేదు. ప్రతి మనిషికి దేవునితో ప్రత్యక్షసంబంధం ఎల్లప్పుడు ఉంటుంది. ఈ జీవితాన్ని దేవుడు ఒక పరీక్షగా పేర్కొన్నాడు. ప్రజలను అనేక విధాలుగా పరీక్షిస్తున్నాడు. మనకు ఏం జరుగుతుందో మన చేతుల్లో లేదు. కాని ఏం చేయాలన్నది మన చేతుల్లోనే ఉంది. కష్టసమయాల్లో సహనం వహించడం, దేవునికి కృతజ్ఞత చూపడం వల్ల మనం దేవుని సాన్నిహిత్యాన్ని పొందగలం. ఆ విధంగా జీవితాన్ని సఫలీకృతం చేసుకోగలం. దేవుడు ప్రసాదించే స్వర్గాన్ని పొందగలం. దైవాదేశాలను కాదని ఇష్టమొచ్చిన రీతిలో జీవితాన్ని గడిపితే నరక శిక్ష తప్పదన్న హెచ్చరిక కూడా ఉంది.

## నేనేం చేయాలి?

మనిషి విశ్వాసానికి పరీక్ష ఏమంటే, దేవుని చిహ్నాలను గుర్తించి, వాటిపై ఆలోచించి, దేవుని తెలుసుకుని ఆయన ఆదేశాలప్రకారం జీవించడం. అంటే దేవునికి విధేయత చూపడం. దీన్నే ఇస్లామ్ అంటారు. దైవవిధేయత చూపిన వారిని ముస్లిములు అంటారు. దేవుడు ఒకే ఒక్కడు. ఆయనే సృష్టికర్త. అరబీ భాషలో అల్లాహ్ అన్న పదానికి అర్థం దేవుడు. ప్రపంచంలో ఎవరైనా, ఏ నేపథ్యం నుంచి వచ్చినవారైనా ఈ విశ్వాసాన్ని స్వీకరించవచ్చు. దైవవిశ్వాస వచనాన్ని ప్రకటించడం ద్వారా ముస్లిమ్‌గా మారవచ్చు. విశ్వాసవచనం చాలా సరళమైనది"అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు ఎవరు లేరని నేను సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్ దేవుని ప్రవక్త అని సాక్ష్యమిస్తున్నాను."

మీ జీవితలక్ష్యం నెరవేర్చుకునే సమయం ఇదే కదా. సత్యాన్ని స్వీకరించి సృష్టికర్తను గుర్తించడానికి ఆలస్యం ఎందుకు.



# జీవితలక్ష్యం ఏమిటి?

ఎక్కడి నుంచి నేను వచ్చాను?

నేనెందుకు ఇక్కడ ఉన్నాను?

నేనెక్కడికి వెళుతున్నాను?


సంప్రదించండి

IIC

ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్

040 - 6832 7832 - Hyderabad

మౌలిక విషయాలు తెలుసుకుందాం

040 - 6832 7832

Toll Free 1800 572 3000

www.discovertruepath.com

You Tube : DiscoverTruePath

# జీవితలక్ష్యం ఏమిటి ?

మీరు ఒక ఎడారిలో నడుస్తుంటే, మీకొక మొబైల్‌ఫోన్ దొరికిందనుకోండి.... మనకు తెలుసు మొబైల్‌ఫోన్ తయారుచేయడానికి గాజు, ప్లాస్టిక్, లోహాలు అవసరం. గాజు తయారీకి ఇసుక, ప్లాస్టిక్ తయారీకి ఆయిల్, లోహాలు భూమిలోపల నుండి లభ్యమవుతాయని. ఇవన్నీ మనకు ఇడారిలో దొరుకుతాయి, కాబట్టీ ఆ ఫోన్ దానికదే తయారైపోయిందని నమ్ముతారా? సూర్యుని ఎండవల్ల, గాలి వీయడంవల్ల, మెరుపులు ఉరుములవల్ల, నేలలోని చమురు పైకి ఉబకడం వల్ల.... ఈ సంఘటనలన్నీ జరిగి ఫోన్ దానికదే తయారై పోయిందని మనం అనుకుంటామా? ఇలాంటి వివరణలను ఎవరూ నమ్మరు. ఫోన్ ఒక పద్ధతి ప్రకారంగా డిజైన్ చేసి తయారుచేయబడింది.

> జీవకణాలు ప్రోటీన్లతో తయారవుతాయి. ఈ ప్రోటీన్ల నిర్మాణం ఎంత సంక్లిష్టమైనదంటే, మన సెల్‌ఫోన్ నిర్మాణం కన్నా కోట్ల రెట్లు సంక్లిష్టమైనది. ఏదో యాధృచ్ఛికంగా ఇవి తయారు కావడం చాలా కష్టం.

కాబట్టీ దాన్ని తయారు చేసినవాళ్ళు ఉన్నారని నమ్మడమే హేతుబద్ధమైన పద్ధతి. అదేవిధంగా... విశ్వంలో ఉన్న ఖచ్చితమైన పద్ధతి, క్రమబద్ధమైన వ్యవస్థలను పరిశీలిస్తే ఇదంతా ఒక సృష్టికర్తచే సృష్టించబడిందని నమ్మటం హేతుబద్ధమైన పద్ధతి కాదా?

## విశ్వావిర్భావం

విశ్వం సృష్టించబడిందా? నియామకుడు లేకుండానే నియమబద్ధంగా నడుస్తుందా? ఆలోచించండి!! విశ్వానికి ఒక ఆరంభమైనా ఉండాలి లేక అది ఆదిసంభువైయుండాలి. విశ్వాన్ని పరిశీలిస్తే దీనికి ఒక ఆరంభం అంటూ ఉన్నది అని స్పష్టమవుతుంది. "ఆరంభం" అన్నది ఒక కార్యం కాబట్టీ దానికి ఒక కారణం లేక కారకుడు తప్పకుండా ఉండాలి. అంటే విశ్వానికి, విశ్వం కంటే శ్రేష్టమైన, శక్తివంతమైన, నిత్యత్వం కలిగిన, అత్యంత జ్ఞానవంతుడు, మహా వివేకవంతుడు అయిన కర్త తప్పకుండా ఉండాలి. ఆయనే సర్వసృష్టికర్తయిన దేవుడు.

విశ్వావిర్భావానికి ఏది కారణమో దానికి సంబంధించిన లక్షణాలు, గుణగణాలే దైవానికి సంబంధించిన మౌలికమైన భావనను అందిస్తున్నాయి. ఆయనే యావత్తు విశ్వం ఏర్పడడానికి కారకుడు. ఆయనే సృష్టిని రూపొందించాడు. ఆయన ఒక్కడే. ఆయనలాంటి వారు ఎవరూలేరు. ఆయన ఎల్లప్పుడు ఉండేవాడు. సృష్టి ఎల్లప్పుడు ఉండేది కాదు.

## విశ్వంలోని ఖచ్చితమైన సమతుల్యం

విశ్వంలోని అనేక అంశాలు జీవం ఉనికికి, మనుగడకు తగిన విధంగా ఉన్నాయి. ఉదాహరణకు సూర్యుని నుండి భూమికి ఉన్న దూరం, భూమి పైపొర మందం, భూపరిభ్రమణ వేగం, వాతావరణంలోని ఆక్సిజన్ శాతం, చివరకు భూమి కాస్త వంగి ఉన్న కోణం ఇవన్నీ కూడా జీవానికి కావలసినవే. వీటిలో ఎక్కడైనా ఏ కొద్దిగా తేడా వచ్చినా జీవం ఉనికికి ప్రమాదం వాటిల్లుతుంది. ఈ సమతుల్యమైన ఏర్పాట్లలో ఎక్కడ లోపం లేకుండా ఉండడం ఒక గొప్ప శక్తివంతుడైన సృష్టికర్తను సూచిస్తున్నాయి.

## సృష్టి వేరు, సృష్టికర్త వేరు

## దేవుడు మనిషయ్యాడా?

**దేవుడు మనిషిగా మారాడని కొందరు విశ్వసిస్తారు. ఇది నిజమా?**

దేవుని గుణగణాలను పరిశీలిస్తే, ఆయన పరిపూర్ణమైన వాడు. అంటే ఆయనకు అన్నీ తెలుసు, సాటిలేని శక్తివంతుడు, ఎల్లప్పుడు ఉండేవాడు. మనిషికి ఇలాంటి పరిపూర్ణత లేదు. మనిషి జ్ఞానం పరిమితమైనది. మనిషి శక్తి పరిమితమైనది. మనిషి మరణిస్తాడు. కాబట్టి దేవుడు మనిషయ్యాడన్నది వాస్తవానికి విరుద్ధమైన వాదన. కొందరు హేతుబద్ధతను కల్పించడానికి కొన్ని విచిత్రమైన ప్రశ్నలు అడుగుతారు. "దేవుడు ఏదైనా చేయగలడు కాబట్టి ఆయన మనిషిగా మారగలడు కదా" అంటారు. కాని దేవుడు ఎల్లప్పుడు పరిపూర్ణమైన వాడు, ఆయన చేసే ప్రతి పనిలో సమగ్రత ఉంటుంది. లోపభరితమైన పని ఏదైనా చేయడం ఆయన ప్రవృత్తికి విరుద్ధం. అంటే దైవత్వానికి విరుద్ధమైన పనులు ఏవీ ఆయన చేయడు.

ఒకవేళ దేవుడు మనిషిగా మారి మానవ లక్షణాలను స్వీకరించి ఉన్నట్లయితే ఆయన ఇక దేవుడిగా ఉండడు. దేవుడు మనిషిగా మారలేడా అన్న ప్రశ్న ఎలాంటిదంటే, దేవుడు ఉనికిలో లేకుండా పోలేడా? దేవుడు పొరపాట్లు చేయలేడా? దేవుడు దయ్యంగా మారిపోలేడా? అన్న ప్రశ్నల వంటిది.

> ఒకవేళ దేవుడు మనిషిగా మారి, మానవ లక్షణాలను స్వీకరించి ఉన్నట్లయితే ఆయన ఇక దేవుడిగా ఉండడు.

## చాలా మంది దేవుళ్ళు ఉన్నారా?

ఒకరి కన్నా ఎక్కువ మంది దేవుళ్ళు ఉన్నట్లయితే దేవుని సర్వసత్తాక అధికారాల్లో లోపం వచ్చి ఉండేది. వివిధ దైవాల మధ్య వైరాలు చోటుచేసుకొని యుద్ధాలు జరిగేవి. లేదా ఒక దేవుడు మరొకరితో రాజీ పడే పరిస్థితి ఉండేది. ఇదంతా పెద్ద అయోమయానికి, అవ్యవస్థకు, గందరగోళానికి దారితీసి ఉండేది. కాని విశ్వాన్ని పరిశీలిస్తే, విశ్వం యావత్తు ఒక చక్కని సమతుల్యంతో కనబడుతుంది. కాబట్టి సర్వసత్తాక అధికారాలు ఉన్న ఒకే ఒక్క దేవుడు మాత్రమే ఉన్నాడని అర్థమవుతుంది.

## దేవుడు మార్గదర్శకత్వాన్ని పంపాడు?

అత్యంత శక్తివంతుడు, మహా జ్ఞానవంతుడు, అపార వివేకవంతుడైన దైవం మనల్ని సృష్టించాడని తెలుసుకున్న తరువాత, మన జీవిత లక్ష్యం ఏమిటో తెలుసుకుందాం! దేవుడు మనల్ని ఎందుకు సృష్టించాడు, మనకెలా తెలుస్తుంది? మనం ప్రయోగాలు చేస్తూ, ఏది మంచిదో తేల్చుకుంటూ బతకాలా, మన జీవిత లక్ష్యాన్ని మనమే నిర్ణయించుకోవాలా? లేక మనం ఇతరులను అనుసరిస్తూ వారి వెంబడి పోవాలా? అన్న ప్రశ్నలు తలెత్తుతాయి. మనల్ని సృష్టించిన దైవం మనల్ని ఇట్టే అయోమయంలో పడవేయలేదు.

## దైవప్రవక్తలు

దేవుడు వేలాది దైవప్రవక్తలను మానవాళి మార్గదర్శనం కోసం ఎన్నుకున్నాడు. ప్రతిజాతిలోను ప్రవక్తలను పంపించాడు. అందరికీ ఒకే మౌలిక సందేశాన్ని అంద జేశాడు. ఒకే ఒక్క దైవాన్ని ఆరాధించాలి, ఆయన ఆజ్ఞ ప్రకారం జీవితం గడపాలన్నదే ఆ సందేశం. ఆదమ్, నూహ్, ఇబ్రాహీమ్, మూసా, ఈసా, ముహమ్మద్ (వీరందరికి శాంతి కలుగుగాక) ఇలా దేవుడు ఎన్నుకున్న ప్రవక్తలే. మహానీయ ముహమ్మద్ (స) ఈ పరంపరలో చిట్టచివరి దైవప్రవక్త. ఆయన నిజాయితీకి, న్యాయానికి, ధైర్యసాహసాలకు, ప్రేమాభిమానాలకు ఆదర్శవంతమైన ఉదాహరణగా నిలిచారు. దైవం తరఫునుండి చిట్టచివరి సందేశాన్ని మానవాళికి అందజేశారు. అదే దివ్యఖుర్ఆన్. ఆయన దివ్యఖుర్ఆన్ బోధనలకు ఆచరణాత్మక ఉదాహరణగా జీవించారు. ఆయన నిరక్షరాసుడు, ఎక్కడా చదువుకోలేదు. దీన్ని బట్టి ఆయన స్వయంగా దివ్యఖుర్ఆన్ రచించలేదని తెలుస్తుంది.

> అనేక మంది దైవప్రవక్తల మాదిరిగానే ఏసుక్రీస్తు కూడా అనేక మహిమలు ప్రదర్శించారు. ఒకే ఒక నిజమైన దైవాన్నే ఆరాధించాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు.
> దివ్యఖుర్ఆన్ 19:36

## దివ్యఖుర్ఆన్ నిజంగా దేవుని గ్రంథమా?

దైవగ్రంథం ఏదైనా అది దేవుని తరఫున వచ్చిందని చెప్పగలిగే స్పష్టమైన ఆధారాలు ఉండాలి. దివ్యఖుర్ఆన్ విషయంలో అలాంటి ఆధారాలు ఉన్నాయి.